క్లుప్తంగా

గాయాన్ని లెక్క చేయకుండా కొఠారు ప్రచారం


కొఠారు కాలికి బ్యాండేజ్ వేస్తున్న వైద్యుడు

పెదవేగి : కాలికి తగిన గాయాన్ని సైతం లెక్కచేయకుండా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పెదవేగి మండలంలో శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అబ్బయ్యచౌదరికి ఎడమ కాలు వాచిపోయి నడవలేని పరిస్థితికి దారితీసింది. రెండు రోజులుగా ఎడమ కాలికి గాయమైనా అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై పట్టించుకోలేదు. దీంతో గాయం తీవ్రమైంది. స్థానిక వైద్యుడు ఆ గాయానికి బ్యాండేజ్ వేసి విశ్రాంతి తీసుకోవాలని సూచించినా, కొఠారు ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

పోలింగుకు సర్వం సిద్ధం


అధికార్లతో మాట్లాడుతున్న ఆర్వో

ఉంగుటూరు: పోలింగు సక్రమంగా జరిగేందుకు పూర్తి బాధ్యతలు తీసుకుని సెక్టోరియల్ అధికార్లు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఉంగుటూరు ఆర్వో ఖాజావలి అన్నారు. శుక్రవారం సెక్టోరియల్ అధికార్లకు ఆర్వో ఆఫీసు వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ సిబ్బందిని పోలింగు కేంద్రాలకు తీసుకువెళ్లడం, ఈవీఎంలు ఏలూరు స్ట్రాంగ్‌రూంకు చేర్చేవరకు సెక్టోరల్ అధికార్లదే బాధ్యత అని అన్నారు. వీఆర్వోలు, రూటు అధికారులు సహకరిస్తారని అన్నా రు. 28 ప్రాంతాల్లో 52 పోలింగు కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోలింగు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. పోలింగు కేంద్రాలు వద్ద క్యూలైన్లకు ఒక్కో కేంద్రంలో 50 కుర్చీ లు తగ్గకూడదని అన్నారు. ఓటర్ల క్యూలైన్లకు అనుకూలంగా షామియానాలు వేయించాలని సూచించారు. 40ఆర్టీసీబస్సులు పెద్దవి, 10 చిన్న బస్సులు పోలింగు సిబ్బంది ఈవీఎంలు తరలించేందుకు ఏర్పాటు చేశామని వివరించారు. తహసీల్దారు వెంకటశివయ్య, సెక్టోరియల్ అధికార్లు పాల్గొన్నారు.

నేటి సాయంత్రంతో ముగియనున్న ప్రచారాలు

ఉంగుటూరు: ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలతో ప్రచారాలు ముగియాలని ఉంగుటూరు ఆర్వో ఖాజావలి వెల్లడించారు. 11 వతేదీ సాయంత్రం 6గంటల నుంచి 13 వతేదీ సాయంత్రం 6గంటలు వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. పోలింగు సజావుగా జరగటానికి రాజకీయ పార్టీలు ప్రతినిధులు సహకరించాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉండగా పదిమంది గుమిగూడకూడదని తెలిపారు. సమావేశాలు నిషేధమని చెప్పారు. పోలింగు రోజు ఆయా పార్టీల ఏజెంట్లు తెల్లవారుజామున 5 గంటలకే పోలింగు కేంద్రాలు వద్దకు అందుబాటులోకి వచ్చేలా చేయాలని తెలిపారు. 5.30 గంటలకు మాక్ పోలింగు ప్రారంభమవుతుందని చెప్పారు.

పోల్ డే మేనేజ్‌మెంట్ యాప్‌ను వినియోగించాలి

దెండులూరు: ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు పోల్ డే మేనేజ్‌మెంట్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని జేసీ, దెండులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బీ.లావణ్యవేణి సూచించారు. పోలింగ్ ముందు రోజు ఎన్నికల సిబ్బంది, ఎన్నికల మెటీరియల్ తీసుకుని డిస్ట్రిబ్యూటరీ సెంటర్ నుంచి బయలుదేరి పోలింగ్ కేంద్రం చేరుకునే వరకు అన్ని విషయాలను పోల్ మేనేజ్‌మెంట్ యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలని జేసీ, దెండులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బీ.లావణ్యవేణి అన్నారు. శుక్రవారం దెండులూరు ఆర్వో కార్యాలయంలో ఒక రోజు శిక్షణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలింగ్ డే రోజు ఉదయం 6 గంటలకు మాక్ పోల్ జరిపి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తరువాత ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలుపెట్టి ప్రతి రెండు గంటలకు ఎన్ని ఓట్లు పోలయ్యాయో యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ శాతాన్ని అప్‌లోడ్ చేయాలి. శిక్షణ కార్యక్రమంలో 28 మంది సెక్టార్ అధికారులకు, సువిధ్ మొబైల్ యాప్ గురించి వివరించారు. పోలింగ్‌లో ఏ విధమైన సాంకేతిక సమస్యలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వెంటనే బెల్ ఈవీఎంల అధికారుల వచ్చి సమస్య పరిష్కరిస్తారన్నారు. నాలుగు మండలాల తహసీల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు ఉన్నారు.

ఆకాశంలో విమానం చక్కర్లు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో విమానం ఒకటి చక్కర్లు కొట్టింది. శుక్రవారం సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యలో ఈ విమానం చక్కర్లు కొట్టింది. ఈ విమానం చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు, రాచూరు, కొల్లేరు గ్రామాలపై ఆరుసార్లు చక్కర్లు కొట్టింది. ఈ విమానాన్ని స్థానిక ప్రజలు, చిన్నారులు ఆసక్తిగా తిలకించారు.

గోదారి జలాలతో పులకించిన పుడమితల్లి

- సాగుకు ఊతమిచ్చిన ఎమ్మెల్యే కొఠారు
- ఆనందంలో వ్యవసాయదారులు
- 8 వేల ఎకరాలకు సాగునీరు
- 3,600 మంది రైతులకు మేలు
- పైపుల ద్వారా గోదావరి జలాల మళ్లింపు


జానంపేట వద్ద గలగల పారుతున్న గోదావరి జలాలు (ఫైల్)


పోలవరం కుడికాలువ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లిస్తున్న దృశ్యం (ఫైల్)

పెదవేగి : గోదారి జలాల రాకతో పుడమితల్లి పులకించింది. సాగుకు నీరందడంతో రైతు మోము వికసించింది. పట్టిసీమ ఎత్తిపోతల పథకంద్వారా పోలవరం కుడికాలువకు సాగునీటిని విడుదల చేయడంతో పంటలు సమృద్ధిగా పండించుకున్నామని నియోజకవర్గంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు లక్ష్మీపురం వద్ద ఏర్పాటు చేసిన పైపుల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పెదవేగి, దెందులూరు, పెదపాడు, ఏలూరు మండలాలకు చెందిన 3,600 రైతులకు సంబంధించిన 8 వేల ఎకరాల ఆయకట్టుకు సుమారు సాగునీరు విడుదల సుసాధ్యమైంది. పెదవేగి మండలం వంగూరు వద్ద పోలవరం కుడి కాలువపై ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో పైపులను ఏర్పాటు చేశారు. గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా తరలించి సాగునీటికి కొరత లేకుండా ఏర్పాట్లు చేశారు. రైతులు ఈ నీటిని వినియోగించుకుని ఎకరాకు 40 నుంచి 45 బస్తాలు దిగుబడి సాధిస్తున్నారు.

గోదావరి జలాలతో పంటల సాగు బాగు

గోదావరి జలాలను రైతులు వినియోగించుకుని వరితో పాటుగా కొబ్బరి, జామ, మొక్కజొన్న, కోకో, పామాయిల్, నిమ్మ, అరటి వంటి తదితర పంటలు పుష్కలంగా పండుతున్నాయి. పంటలే కాకుండా ఆక్వా రైతులు కూడా ఈ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందారు. అనేక గ్రామాలకు తాగు నీరు కూడా ఈ కాలువ ద్వారా అందింది. గోదావరి జలాలు గ్రామాలకు చేరడంతో దెందులూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ తమ అదృష్టంగా భావిస్తున్నారు.

పోలవరం కుడికాలువ నీరుతో పంటలు సస్యశ్యామలం

దెందులూరు నియోజకవర్గ పరిధిలో గ్రామాలు భూగర్భ జలాలు అడుగంటడంతో మోటార్లపై ఆధారపడిన రైతులంతా సాగు చేయలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయారు. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో క్షీణించిన సమస్యలో రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో అనంతపురం ఉంటే, దెందులూరు నియోజకవర్గం ద్వితీయస్థానంలో ఉంది. 2019కి ముందు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ శ్రద్ధచూపక పూర్తిస్థాయిలో రైతులకు మేలు జరగలేదు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలను తెలుసుకుని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యను విన్నవించి, నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలకు సాగు నీరందించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అప్పటికే పైపుల ద్వారా నీరందించే పనిని చేపట్టిన నేపథ్యంలో దానిని మరింత మెరుగ్గా కొనసాగించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో అక్కసుతో చింతమనేని అనుచరులు దౌర్జన్యంగా రైతులు ఎకరానికి రూ.1000 వేసుకుని ఏర్పాటుచేసుకున్న ఆ పైపులను అర్ధరాత్రి అపహరించుకుపోయారు. దీనిపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి రైతాంగాన్ని ఆదుకునేందుకు సుమారు 200 భారీ పైపులను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి, గ్రావిటీద్వారా నీటిని కిందికి తరలించి గోదావరి జలాలతో పొలాలను సస్యశ్యామలం చేశారు.

చాలా సంతోషంగా ఉంది



రైతులకు పట్టిసీమ కాలువ ద్వారా నీటిని అందించడం చాలా సంతోషంగాఉంది. ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నాం. గోదావరి జలాలను రైతుల పొలాల వద్ద కు చేర్చి వ్యవసాయానికి అండగా నిలిచారు. వర్షా లు తక్కువగా కురిసినా ఇబ్బంది లేకుండా గోదా వరి జలాలు రావడంతో సాగుకు ఇబ్బంది లేదు. – సరిపల్లి చిన్నబాబు, రైతు

రైతులను ఆదుకున్నారు



టీడీపీ నాయకులు అర్ధ రాత్రి దొంగల్లా వెళ్లి నీటి సరఫరా పైపులను పట్టుకుపోయారు. సొంత పైపులైతే పగలే తీసుకునే వారు. మా యువ ఎమ్మెల్యే కొఠారు ఆధ్వర్యంలో నూతనంగా పైపులను ఏర్పాటుచేసి రైతులను ఆదుకున్నారు. – వద్చా విజయశంకర్, వంగూరు గ్రామ రైతు

చింతమనేనిది దుర్మార్గపు చర్య



రైతాంగం ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పైపులను ఏర్పాటు చేసి, శభాష్ అనిపించుకున్నారు. రైతులకు నీరందకూడదన్న దుర్మార్గపు చర్యకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను క్షమించకూడదు. – చళ్లగొళ్ల భూస్వామి, మాజీ సొసైటీ అధ్యక్షుడు

మాట నిలబెట్టుకున్నాం



సీఎం జగన్‌మోహన్ రెడ్డిని, నన్ను అప్రతిష్టపాలు చేయడం కోసమే మాజీ ఎమ్మెల్యే కుట్ర పన్నాడు. అన్నదాతకు నీరు అందించి, సాగుకు తాగునీటి ఎద్దడిలేకుండా చేస్తామని మాటఇచ్చాం. ఇబ్బందులు ఎదుర్కొని మాట నిలబెట్టుకున్నాం. – కొఠారు అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు

ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పాటించాలి


ఏజెంట్లు, చీఫ్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జేసీ, ఆర్వో లావణ్యవేణి

దెందులూరు: అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, చీఫ్ ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పాటించాలని జేసీ, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి అన్నారు. శుక్రవారం రాత్రి పార్టీ అభ్యర్థులు, చీఫ్ ఏజెంట్లు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఫోన్ వాడరాదని, 200 మీటర్ల పరిధిలో ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు చేయరాదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి, రిటర్నింగ్ అధికారి ముందస్తుగా అనుమతి తీసుకుని 3 వాహనాలు మాత్రమే వినియోగించాలన్నారు. అభ్యర్థులు సొంత వాహనాల్లో లేదా అద్దె వాహనాల్లో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించకూడదన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. అభ్యర్థి పోలింగ్ కేంద్రంలో కేవలం ఒక పోలింగ్ ఏజెంట్‌ను మాత్రమే నియమించుకోవడానికి ఫారం 10 రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. 11వ తేదీ సాయంత్రం 7 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు డ్రై డే అమలులో ఉంటుందని నియోజకవర్గంలో మద్యం దుకాణాలు మూసివేస్తారని తెలిపారు.

సామాజిక న్యాయం వైఎస్సార్‌సీపీతో సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు
- పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం


ఉంగుటూరు : కొత్తగూడెంలో వాసుబాబును పూలదండలతో ముంచెత్తిన అభిమానులు


భీమడోలు: ఎంఎంపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న సర్పంచ్ దాయం సుజాత, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు


ఉంగుటూరు : నీలాద్రిపురంలో భారీ ర్యాలీలో వాసుబాబు, పార్టీ కార్యకర్తలు


గణపవరం: అర్ధవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ దండు రాము


భీమడోలు: పూళ్లలో బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్న సర్పంచ్ దాయం సుజాత, మహిళలు

ఉంగుటూరు: అన్ని కులాలకు సామాజిక న్యాయం ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మాత్రమే చేయగలిగారని వైఎస్సార్‌సీపీ ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు అన్నారు. అయిదేళ్లలో వ్యవస్థల్లో తీసుకువచ్చిన మార్పుల ద్వారా సంక్షేమ పథకాలు అందజేసిన గొప్ప నాయకుడు సీఎం జగన్‌మోహనరెడ్డి అన్న విషయం ఎవరూ మరవవద్దని వాసుబాబు అన్నారు. శుక్రవారం నీలాద్రిపురం, గుళ్లపాడు, యర్రమళ్ల, నాచుగుంట కొత్తగూడెం, ఉంగుటూరులో వాసుబాబు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉంగుటూరు చల్లాలమ్మ గుడి సెంటర్లో వాసుబాబు మాట్లాడుతూ పేదల మేలు కోరే మనస్సున్న నాయకుడు వైఎస్ జగన్‌ను ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే మనందరి ప్రథమ కర్తవ్యమని వాసుబాబు అన్నారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని వాసుబాబు కోరారు. నీలాద్రిపురంలో సర్పంచి చదల వాడ రాజేంద్ర, ఎంపీటీసీ సురే వెంకటలక్ష్మి ఏడుకొండలు, పార్టీ కార్యకర్తలు నాయకులు,నాచుగుంట పంచాయతీ గ్రామాల్లో సర్పంచి ఏలేటి సునీత సురేష్, నాయుడు శేషగాని సుబ్బారావు, పార్టీ కార్యకర్తలు నాయకులు, ఉంగుటూరులో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు, కొరిపల్లి జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతంశెట్టి సత్యానారాయణ, ఏఎంసీ మాజీ చైర్మెన్ మరడ రమావతి మంగరావు, ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, నందక రాంబాబు, పార్టీ నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో వాసుబాబుకు స్వాగతం పలికి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు ప్రచార వాహనం ముందు మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్ జగన్

గణపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల సంక్షేమానికి చిరునామా అని మరోసారి ఆయనను అధికారంలోకి తీసుకువస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు మరిన్ని పథకాలు అమలు చేస్తారని గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము అన్నారు. అర్ధవరంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబుకు మద్దతుగా పార్టీ కార్యకర్తలు,అభిమానులు, అర్ధవరం రాము యువసేన ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీటీసీ సభ్యుడు సుభాష్, సర్పంచ్ గాతల సుజాత, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార హోరు

భీమడోలు:ఎన్నికల ప్రచారం ఘట్టం ముగింపు ఒక్కరోజు గడువు ఉండడంతో గ్రామాల్లో ఎన్నికల ప్రచార హోరు ఊపందుకుంది. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ శ్రేణులు గ్రామ గ్రామాన రెండు, మూడు సార్లు గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పూళ్ల, ఎంఎంపురం, సాయన్నపాలెం, గుండుగొలను, సూరప్పగూడెం, అంబర్‌పేట, కొల్లేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పూళ్ల కాలనీలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మహిళలను ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాడ వాడలా ప్రజలు స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాయం సుజాత, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, విద్యావేత్త పుప్పాల గోవర్ధన రామానుజం, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, దాయం ప్రసాద్, నాయకులు గొటికల మురళీ, నల్ల శ్రీను, నల్ల శంకర్, జహీర్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు


పెదపాడు: సత్యవోలులో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ నాయకులపై ప్రతిపక్ష శ్రేణులు దాడులకు పాల్పడుతున్నారని ఉమ్మడి జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలులో శుక్రవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బ్యాలె ట్ నమూనాను ఓటర్లకు చూపించి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ టీడీపీ ఓటమి భయంతో ఇటీవల హోంమంత్రి తానేటి వనిత, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యపై దాడులకు పాల్పడ్డారని చెప్పారు. రాజకీయాల్లో నాయకులపై దాడు లకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి అభివృద్ధి చేశారని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే అబ్బయ్యచౌదరిని, కారుమూ రి సునీల్ కుమార్‌ను మరలా గెలిపించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, పెంకి శ్రీనివాస్, నాయకులు వైకుంఠపు ధనంజయ్, సొంగల మహేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఘన విజయం అందించండి


దెందులూరు: కొమిరేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి

దెందులూరు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యే కొఠారు సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి అన్నారు. శుక్రవారం కొమిరేపల్లిలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ వరసా లక్ష్మి సుజాత కనకరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ అధ్యక్షుడు నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ పులవర్తి వరమణి, నాయకులు అనపర్తి శ్రీనివాస్, సంతోష్, దిలీప్ ఉన్నారు.

సంక్షేమాభివృద్ధి కొనసాగేందుకు జగనన్నను గెలిపించాలి

- 5 ఏళ్లలో రూ.3,400 కోట్లు సంక్షేమాభివృద్ధికి అందించాం
- కొఠారు అబ్బయ్యచౌదరి వెల్లడి
- గ్రామాల్లో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం


పెదవేగి : రాయన్నపాలెంలో అబ్బయ్యచౌదరికి గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న మహిళలు


పెదకడిమిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న అబ్బయ్యచౌదరి


దెందులూరు: సోమవరప్పాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర

పెదవేగి : గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం శుక్రవారం పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అలుపెరగకుండా అబ్బయ్యచౌదరి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాయన్నపాలెం రూపురేఖలు మార్చానని అన్నారు. మరింత అభివృద్ధిపనులు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పేదలకు సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే జగనన్నను గెలిపించాలని, అందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని రాట్నాలకుంట, కొండలరావుపాలెం గ్రామాల్లో అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెదకడిమిలో అట్టహాసంగా అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచార యాత్ర సాగింది. భారీ బైక్ ర్యాలీతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈవీఎంలో ఒకటో నంబరు బటన్ నొక్కి భారీ మెజారిటీతో గెలిపించాలని అబ్బయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. విజయరాయిలో శుక్రవారం రాత్రి కోలాహలంగా ప్రారంభమైన అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారానికి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఎంపీపీ తాతా రమ్య, కొప్సాక సొసైటీ అధ్యక్షుడు చళ్లగొళ్ళ భూస్వామి, విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు పెదబాబు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఇతర పార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ప్రచారం

దెందులూరు: ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతునిచ్చి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా అబ్బయ్యచౌదరిని, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర కోరారు. శుక్రవారం సోమవరప్పాడు పంచాయతీ వీరభద్రపురంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ మాజీ చైర్మన్ మేకా సాంబశివరావు, వార్డు మెంబర్లు, నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

పెదపాడు: గ్రామాల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గ్రామ సచివాలయం , వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేసారని చెప్పారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మరలా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని, కారుమూరి నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ బుద్దే రామసీత పాల్గొన్నారు.